క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీడీఓ సరోజ

గరిడేపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న నాగరాజు ఇటీవల మృతి చెందారు. సోమవారం మృతుని కుటుంబాన్ని ఎంపీడీఓ సరోజ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేందుకు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ హరిసింగ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పిడమర్తి ఇంద్రబాబు, పిచ్చయ్య, వరుణ్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో పీఈటీ

కోదాడరూరల్ : సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో కోదాడ మండలంలోని కూచిపూడిలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఖోఖో క్రీడలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు రామాంజనేయులు, నాగు, వినయ్, నాగరాజు, కావ్యతో పాటు పీఈటీ ఉపేందర్‌ను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జానీపాషా మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి గ్రామానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



చిలుకూరులో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమర్థంగా నిర్వహించాలని ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. సోమవారం చిలుకూరులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.


పల్లె దవాఖానాలో మౌలిక వసతుల కల్పన



ఫర్నిచర్ అందజేస్తున్న డెక్కన్ సిమెంట్ పరిశ్రమ ఉద్యోగులు

పాలకవీడు : వైద్య సిబ్బంది, రోగుల సౌకర్యార్థం కల్మేట్‌తండాలో గల పల్లె దవాఖానాలో మండలంలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం మౌలిక వసతులు కల్పించారు. ఈ సందర్భంగా పరిశ్రమ సీజీఎం నాగమల్లేశ్వరావు మాట్లాడుతూ.. ఆసుపత్రి ఆవరణ ఫ్లోరింగ్ చేయించడంతో పాటు కుర్చీలు, బెంచీలు, టేబుళ్లు తదితర ఫర్నిచర్ అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సిమెంట్ పరిశ్రమ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



జాన్‌పహాడ్‌లో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య

పాలకవీడు : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య అన్నారు. సోమవారం మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో ఓ చికెన్ దుకాణంలో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల జాన్‌పహాడ్ దర్గా వద్ద 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

గరిడేపల్లి : గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని మల్లారెడ్డి విశ్వవిద్యాలయంకు చెందిన విద్యార్థినులు మండలంలోని గడ్డిపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరితహారం, స్వచ్ఛభారత్ నిర్వహించారు. చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు గీతిక, శ్రీవర్ధిని, నందిని, లావణ్య, హిరణ్మయి, కృష్ణవేణి, మేఘన, హరిణి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, పరంజ్యోతి, కృష్ణ, కృష్ణయ్య, సీతారాం, కృష్ణవేణి, సునీత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : పట్టణంలో జాతీయ రైతు దినోత్సవాన్ని సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులు దొండపాటి నరేందర్‌రెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి, జంపాల శ్రీనివాస్, పి.నారాయణరెడ్డి, కాసాని శ్రీను, తురక వెంకటేశ్వర్లు, వనపట్ల వెంకన్న, వెన్న పుల్లారెడ్డి, ఎల్.వెంకటేశ్వర్లు, పోలేపల్లి నర్సిరెడ్డిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌కే యూసుఫ్, కందిబండ శ్రీనివాస్‌రావు, పూర్ణచంద్రారెడ్డి, విశ్వనాథ్, చిలక రాజు శ్రీను, కనకయ్య తదితరులు ఉన్నారు.



నేరేడుచర్లలో ఆదర్శ రైతులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

నడిగూడెం : మండలంలోని నారాయణపురం, సిరిపురం గ్రామాల్లో సోమవారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులు నాగిరెడ్డి వెంకటరెడ్డి, కవిత, వాసికర్ల శేషుకుమార్ లక్ష్మీప్రియ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో రైతులు నాగిరెడ్డి వీరారెడ్డి, సైదులు, వెంకయ్య, రాములు, బుచ్చిరాములు, సిరి ఫౌండేషన్ ప్రతినిధి రజిని పాల్గొన్నారు.



గరిడేపల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ



హుజూర్‌నగర్‌లో ర్యాలీ తీస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం హుజూర్‌నగర్‌లో పట్టణ అంబేద్కర్ సంక్షేమ సంఘం, ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో మౌన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఇతర దేశాలలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి గౌరవిస్తుంటే భారతీయుడైన అమిత్‌షా అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తొలుత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చింతిర్యాల నాగయ్య, మాద నాగరాజు, కౌన్సిలర్ కస్తాల శ్రవణ్, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాసు గోపి, ఆర్.రాము, కె.రాములు, ముక్కంటి, కె.రవి, వెంకటేశ్వర్లు, బి.రవీంద్ర, చిన లక్ష్మయ్య, రాజేష్, సురేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత భాస్కర్‌కు సన్మానం

గరిడేపల్లి : ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్న మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ డప్పు కళాకారుడు అందె భాస్కర్‌ను సోమవారం స్థానికంగా తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్‌సైదులు, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్, తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందె భాస్కర్ ప్రతిష్టాత్మక ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకోవడం వెలివాడలో పుట్టిన డప్పుకు దక్కిన గౌరవమని అన్నారు. డప్పు పుట్టుక –దాని చరిత్ర మీద అందె భాస్కర్ పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ కూడా పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి అంజి, పల్లెపంగు నాగరాజు, అమరవరపు సతీష్, జిలకర రామస్వామి, బచ్చలకూరి నాగేశ్వర్, నాగార్జున, శ్రవణ్, మధు, నరహరి, సాయి, హుస్సేన్, కాంత్, సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



అందె భాస్కర్‌ను సన్మానిస్తున్న నాయకులు, తదితరులు

హుజూర్‌నగర్‌లో క్రిస్మస్ ప్రేమ విందు



హుజూర్‌నగర్ : కేక్ కట్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

హుజూర్‌నగర్ : క్రిస్మస్‌ను పురస్కరించుకొని పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రేమ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్ పర్సన్లు గెల్లి అర్చన రవి, బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, సీఐ చరమందరాజు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ , కౌన్సిలర్లు శ్రవణ్, సతీష్, పాస్టర్లు సుధాకర్, ఫాలు, యాకోబు, వి రాజు, డేవిడ్, దేవసహాయం, దయాకర్, కృపానందం, దేవదానం, రాజు, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, సీసీఓసీ కమిటీ, పాస్టర్ల సంఘం నాయకులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మఠంపల్లి : మండలంలోని కృష్ణాతండాలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చర్చిలో పాస్టర్ సాలమ్న్ పరంజ్యోతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రార్థనలు చేశారు. అల్లీపురం మాజీ ఎంపీటీసీ దంపతులు లక్ష్మీ భరత్‌నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దంజా, యాకోబు, సుధాకర్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

నేరేడుచర్ల : క్రిస్మస్ వేడుకలను ప్రశాంతమైన వాతవరణంలో జరుపుకోవాలని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం నేరేడుచర్ల మండలం జానలదిన్న గ్రామంలో జరిగిన సెమి క్రిస్మస్ వేడుకల్లో బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అందజేసిన దుప్పట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, రాంసైదులు, తక్కెళ్ల నాగార్జున, లింగరాజు, పాస్టర్ వెంకన్న, పున్నమ్మ, ప్రమీల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి : కృష్ణాతండాలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు



నేరేడుచర్ల : జానలదిన్నలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



పూజలో పాల్గొన్న అర్చకులు, గురుస్వాములు, భక్తులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో సోమవారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడు, అయ్యప్పస్వామికి అర్చకులు నవరస పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివార్లను తీరొక్క పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. విశేష హారతులు, నీరాజన మంత్రపుష్పాలు, 18 మెట్లకు జ్యోతులు వెలిగించి పూజలు చేశారు. మాలధారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, అర్చకులు వివేక్, మోహన్, భక్తులు, మాలధారులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కోదాడరూరల్ : మండలంలోని కూచిపూడిలో సర్వే నంబర్ 225లో 9 ఎకరాల పట్టా భూమిని అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ అధికారులు ప్రభుత్వ భూమిగా చిత్రీకరిస్తున్నారని సోమవారం పలువురు రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 1954 నుంచి పట్టా ఉన్న 9 ఎకరాల భూమిని ఆర్డీఓ, తహసీల్దార్, సర్వేయర్‌లు తప్పుడు సర్వే చేశారని విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని, ఏకపక్షంగా వ్యవహరిసున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో శెట్టి సురేష్‌నాయుడు, శెట్టి వెంకటనారాయణ, చంద్రయ్య, రమేష్, రాఘవయ్య, గోవిందస్వామి, వీరయ్య తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో ధనుర్మాస పూజలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని పలు ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం అభయాంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తిరుప్పావై పఠించారు. కార్యక్రమంలో పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీకోదండరామాలయంలో..

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీకోదండరామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఏనిమిదోవ రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు మోలుగు శ్రీనివాసాచార్యులు, వెంకట రమణశర్మ వేద మంత్రోత్సవాల మధ్య అష్టోత్తర నామావళి, పుష్పాలంకరణ అనంతరం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తిరుప్పావై పఠించారు. కార్యక్రమంలో భువనగిరి అంజయ్య, పులిజాల వెంకటరమణారావు, మురారిశెట్టి రమేష్, వెంకట్‌రెడ్డి, భువనగి కళావతి, రంగనాయకమ్మ, మల్లారెడ్డి, పార్వతి, పద్మ తదితరులు ఉన్నారు.

ఆలయానికి ఇత్తడి దివిటీలు బహూకరణ

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తమాచార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి లక్ష్మి రెండు ఇత్తడి దివిటీలను ఆలయానికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ఈఓ లక్ష్మణ్‌రావు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : అభయాంజనేయస్వామి ఆలయంలో తిరుప్పావై పఠిస్తున్న భక్తులు



నేరేడుచర్ల : శ్రీకోదండ రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డ ఆలయానికి ఇత్తడి దివిటీలు బహూకరిస్తున్న దాతలు

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టే కల్యాణ మండపం నిర్మాణానికి సోమవారం స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన గజ్జి నవీన్, గజ్జి నాగేందర్ రూ.20,323 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవురిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండా వెంకట సత్యనారాయణ గుప్త, కోశాధికారి వందనపు సూర్యప్రకాష్‌రావు, గజ్జి అప్పారావు, దివ్వెల శ్రీనివాసరావు, కొండా దుర్గారావు, భోనగిరి ఉపేందర్, నకిరెకంటి నర్సింహారావు పాల్గొన్నారు.

తెలంగాణ రజక సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : తెలంగాణ రజక సేవా సంఘం హుజూర్‌నగర్ మండల కమిటీని సోమవారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిక్కుళ్ల లింగయ్య, ఉపాధ్యక్షుడిగా కొమర్రాజు అంజి, కోశాధికారిగా మధు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్వేతా ఐలమ్మ.. నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొమరాజు లక్ష్మయ్య, నట్టు నాగేశ్వరావు, పిల్లుట్ల కృష్ణయ్య, రేపాకుల కోటయ్య, దుగ్గి వర్మ, గూడెపు శ్రీను, నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నేరేడుచర్ల : మండలంలోని బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన కోన లక్ష్మమ్మ, కోన భిక్షమయ్యలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కట్టా రామారావు, పారేపల్లి సత్యనారాయణ, పాండయ్య, వెంకటేశ్వర్లు, రామనర్సయ్య, బక్కయ్య, నాగరాజు, శ్రవణ్, వెంకన్న, వినోద్ తదితరులు ఉన్నారు.

నేడు రక్తదాన శిబిరం

మఠంపల్లి : మండలంలోని పెదవీడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈనెల 24న తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు వీడియో కాన్ఫరెన్స్

మునగాల : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించబోయే వీడియో కాన్ఫరెన్స్‌కు ఆసక్తిగల రైతులు హాజరై విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి బి.రాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వరికొయ్యలు కాల్చడంతో జరిగే నష్టంపై ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

'డబుల్' ఇళ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి

హుజూర్‌నగర్ : పట్టణ శివారులోని పణిగిరి గట్టు వద్ద ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో అర్హులైన దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారుడు ఆకుల రాము కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ శ్రీనివాసులును కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వీరాంజనేయులు, ఖాదర్, లక్ష్మణరావు, పుల్లయ్య, రామకృష్ణ, ఇస్సాకు, రూపారాణి, ఆదిలక్ష్మి, నాగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్ : అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన లోకల్ రైస్‌మిల్ హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. 55 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలని కోరారు. పీఎఫ్, ఈఎస్‌ఐ, బోనస్, అలవెన్స్ కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులలో కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లింగం ధనమూర్తి, నక్క వెంకటేశ్వర్లు, ధారా వీరస్వామి, కుక్కడపు సురేష్, దాసర వెంకటనారాయణ శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

మోతె : నల్లగొండలో డిసెంబర్ 28 నుంచి 30 వరకు నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు డి.శోభన్ కోరారు. సోమవారం మోతె మండల కేంద్రంలో మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఏలె సీనయ్య, ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల నాయకులు సాయిశ్యాం, యాదయ్య, శ్రీనివాస్, కవిత, ఉషారాణి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వినతి



ఎంఈఓ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నేరేడుచర్ల : మండలంలో పాఠశాలలకు గైర్హాజరు అవుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కొందరు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవా సంస్థల్లో సభ్యులుగా ఉంటూ విద్యార్థులకు విద్యా బోధనపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఉపాధ్యాయులపై ప్రజాప్రతినిధులు చేసిన ఆరోపణల పట్ల సమగ్ర విచారణ జరిపించాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్. శ్రీనయ్య, ఉపాధ్యక్షుడు వై. రామానుజం, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



రైతుకు చెక్కు అందజేస్తున్న చైర్మన్ రాజేష్

నడిగూడెం : సహకార సంఘాలు అందజేసే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాగితరామచంద్రాపురం సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్ కోరారు. కాగితరామచంద్రాపురం సహకార సంఘం సభ్యుడు లావూరి శ్రీనివాస్‌కు కోళ్ల పరిశ్రమ ఏర్పాటుకు దీర్ఘకాలిక రుణం కింద రూ.24 లక్షలు మంజూరు కాగా మొదటి విడతగా రూ. 7.20 లక్షల చెక్కును సోమవారం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ నాగిరెడ్డి సంధ్య, సీఈఓ చిట్టిమళ్ల శ్రీనివాసరావు, నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరి

కోదాడ : తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని, రాబోయే 90 రోజులు ఇంటర్ విద్యార్థులకు ఎంతో కీలకమని కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రమణారెడ్డి కోరారు. సోమవారం కళాశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థికి 75 శాతం హాజరు తప్పనిసరి అని, హాజరు లేకపోతే హాల్‌టికెట్స్ రావన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్‌ఫోన్స్ ఇవ్వవద్దని సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ మమత, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రమణారెడ్డి

5వ తేదీలోపే పింఛన్లు అందజేయాలి



నిరసన తెలుపుతున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు

నేరేడుచర్ల : ప్రతి నెల 1వ తేదీ నుంచి 5వ తేదీలోగా చేయూత పెన్షన్లు పంపిణీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి నిరసన తెలిపి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రూ.4 వేల పింఛన్‌ను రూ.6 వేలు పెంచుతామని ప్రకటించి నేటికీ పెంచకుండా వివక్ష చూపించడం సరికాదన్నారు. కార్యక్రమంలో సమితి మండల అధ్యక్షుడు ఎస్‌కె జానీమియా, జిల్లా మాజీ అధ్యక్షులు కుర్ర గోపి, చెక్క లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్‌రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

చేయూత పింఛన్లు సకాలంలో అందించాలి

గరిడేపల్లి : చేయూత పింఛన్లు సకాలంలో అందజేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పింఛన్లు సకాలంలో అందక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నరసింహులు, గుర్రం నరేష్, శివ, శ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళకు రక్తం అత్యవసరమైంది. దీంతో సోమవారం డీఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ బాబురావును సంప్రదించగా ఆయన స్పందించి దాత ఉప్పల రామకృష్ణతో రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

రామానుజన్‌కు నివాళి

హుజూర్‌నగర్ : గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో సోమవారం గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పలు గణిత నమూనాలు ప్రదర్శించారు. రామానుజన్ నంబర్ ఆకారంలో కూర్చొని ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలో అలరించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుబంధు నిధులు రాక రైతులు అప్పులపాలు

గరిడేపల్లి : రైతుబంధు నిధులు విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రావంతికి సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం రైతుబంధు ఇవ్వకపోవటంతో రైతులు అప్పులు చేసి ఎరువులు కొనాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఖరీఫ్, రబీకి సంబంధించిన రైతుబంధును వెంటనే విడుదల చేయాలని కోరారు. నందిపాటి మట్టయ్య, రామస్వామి, దోసపాటి భిక్షం, పందిరి వీరారెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, భిక్షంరెడ్డి, లచ్చయ్య, ముత్తయ్య, కృష్ణమూర్తి, రామకృష్ణ, సైదులు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.